# జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిది

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా సరిహద్దుల్లో కాపలా కాస్తూ దేశ సమగ్రతను కాపాడే జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని ఆర్ఎస్పీ పార్టీ జిల్లా కన్వీనర్ కటారి రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని నాందేవాడలో ఉన్న రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ కార్యాలయంలో శనివారం పుల్వామా అటాక్ లో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న దేశ భద్రత కోసం విధుల్లో ఉన్న 40 మంది సైనికులు ఉగ్రదాడిలో అమరులైన ఘటన దేశ చరిత్రలో విషాద దినమని పేర్కొన్నారు. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మాతృభూమి రక్షణను కర్తవ్యంగా భావించిన వీర సైనికుల త్యాగస్ఫూర్తి దేశ యువతకు ఆదర్శమని అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలవాలని, దేశ భద్రతకు మద్దతుగా నిలిచే విధంగా ప్రజల్లో జాతీయ చైతన్యం పెంపొందాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం మరింత ఆర్థిక, సామాజిక భరోసా కల్పించాలని, వారి త్యాగాన్ని దేశం శాశ్వతంగా స్మరించుకోవాలని కోరారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి సైనికుడి




త్యాగం భారత జాతి గర్వకారణమని, వారి స్ఫూర్తితో దేశం మరింత బలపడాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు బోడా అనిల్, నాయకులు గోపాల్ సింగ్ ఠాగూర్, సునీల్, ఆర్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ పిట్ల నరేష్, నాయకులు చరణ్ లు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

బోధన్, బతుకమ్మ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 19న నిర్వహించనున్న భారీ శోభాయాత్రకు సంబంధించి కరపత్రాలను బోధన్ పట్టణంలో ఆవిష్కరించారు. హిందూ వాహిని బోధన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బోధన్ నగర కార్యవాహ దులిశెట్టి అనిల్ కుమార్ జీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని ప్రాంత శిక్షణ టోలీ సభ్యుడు బండి శ్రవణ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ తన చివరి శ్వాస వరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడి జయంతిని ఘనంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల యువతతో పాటు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి సాయిలు, సుంకు శేఖర్, సురేష్ పటేల్, నగర సహ సంయోజకులు శ్రవణ్, విజయ్ సింగ్, గుంత శేఖర్, పాలకుర్తి లక్ష్మణ్, కేశవ్ మహేష్,



ఇందురు చరణ్, ఒడ్డేన్నతో పాటు కార్యకర్తలు నాగనాథ్, ఏశల రాజు, సలిగింజ రాజు, మాధవ్, వంకాయల రాము, ద్యాకం గంగాధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నాళేశ్వర్‌లో వాలీబాల్ టోర్నమెంట్

## ప్రారంభించిన సర్పంచ్ ఆర్మూర్ లావణ్య

నవీపేట్, బతుకమ్మ : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నాళేశ్వర్ గ్రామంలో సర్పంచ్ ఆర్మూర్ లావణ్య వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు చిన్నదోడ్డి ప్రవీణ్,వి డి సి సభ్యులు జనార్దన్ రాజేందర్ సంజీవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్మూర్ లావణ్య మాట్లాడుతూ గత ఏడు సంవత్సరల నుంచి మహాశివరాత్రి సందర్భంగా నాళేశ్వర్ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయ మన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటు శారీరక దారుఢ్యం మెరుగు పడతాయని అన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు అభినందనలు తెలిపారు. మాజీ సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ,ఓటమి సహజమని ఓడి పోయిన వారు బాధపడకుండా రాబోయే రోజుల్లో గెలుపు దిశగా ఆటను మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు మహ శివరాత్రి రోజునా బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. యువజన అధ్యక్షుడు చిన్నదోడ్డి ప్రవిణ్ మట్లాడుతూ గ్రామ స్థాయి టోర్నమెంట్ కు గ్రామబివృద్ధి కమిటి, నాళేశ్వర్ ప్రజా ప్రతినిధుల సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు జనార్ధన్, రాజేందర్, సంజీవ్, గ్రామ స్తులు,రమేష్ సతీష్ గోపి, సాయినాథ్, ప్రశాంత్, సూదాకర్, నవీన్, రవీందర్,సాయి తదితర యువకులు పాల్గొన్నారు.



# ప్రజాతీర్పును గౌరవిస్తాం .. ఓడినా, గెలిచినా మేము ప్రజల పక్షమే

## బాన్సువాడ బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ, బతుకమ్మ :ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాటా డుతూ బాన్సువాడ మున్సిపాలిటీలో మూడు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. అనేక వార్డుల్లో అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపో యారని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్విని యోగం, మద్యం, డబ్బు పంప కాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిం దని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేక పోయిం దని తెలిపారు. పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బీఆర్ ఎస్ నిరంతరం పోరాడుతూనే ఉం టుందని, పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసిన అన్ని వార్డుల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమా వేశంలో నార్ల రత్న కుమార్, అం జిరెడ్డి, షేక్ జుబేర్,




ఫెరోజ్, ఖలీల్, మాక్బూల్ రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన మేస్త్రి పోశెట్టి (కుర్మ) ఆకస్మికంగా మృతి చెందడం తో ఆయన కుటుంబానికి మేస్త్రిల సంఘం నాయకులు శనివారం అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మేస్త్రి యూనియన్ లో కోశాధికారిగా పనిచేసి మేస్త్రి యూనియన్ కు ఎనలేని కృషి చేసాడని సంఘం అధ్యక్షులు ముద్దసాని రాజు పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సంఘం నాయకులు బైండ్ల సంజీవ్, సాయిలు, గంగారాం, పిట్ల సుధాకర్, లింగం, పోతారాజు లింగం తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ విజేతకు ఘన సన్మానం



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని వాణి సాహితీ విద్యానికేతన్ స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సాక్షర రాష్ట్రస్థాయి అబాకస్ లో ప్రథమ స్థానంలో నిలిచి, రైజింగ్ స్టార్ ప్రశంసా పత్రం అందుకుంది. శనివారం రైడ్స్ (రుద్రూర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ) ఆధ్వర్యంలో సాక్షర డా/ఆ ఉప్పు సాయిలు ను ఘనంగా సన్మానించారు. విశ్వ ఎడిటిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థిని సాక్షర గతంలో జోనల్ టాపర్ గా నిలిచింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయి రైజింగ్ స్టార్ గా బహుమతి పొందింది. ఈ కార్యక్రమంలో రైడ్స్ అధ్యక్షులు కర్రోల కృష్ణ ప్రసాద్, సభ్యులు మోత్కూరి నారాయణ, నూతి పల్లి బాలరాజ్, వాణి సాహితి ప్రిన్సిపల్ లోగం నాగరాజు, ఉపాధ్యాయులు సమీర్, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా వికాస్ జూనియర్ కళాశాల 31వ వార్షికోత్సవం




బోధన్, బతుకమ్మ :బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో 31వ వార్షికోత్సవం కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానవ కోటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతర గేయం, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ బోధన్ అనేది అనేక విద్యాసంస్థల నిలయంతో ఒక విద్యారంగా ధనాగారంగా విరాజిల్లుతుందని ఇక్కడ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో విద్యార్థులు ఎదిగారని అన్నారు. రానున్న ఐపిఈ పరీక్షల్లో విద్యార్థులు రాణించాలని కోరారు. అతిథులను కళాశాల యాజమాన్యం తరఫున ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫౌండర్ బసవేశ్వర రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, పట్టణ అధ్యక్షులు హరికృష్ణ, వివిధ విద్యా సంస్థల ప్రముఖులు కృష్ణమోహన్, విజయ్, సురేష్, జయప్రకాష్, రాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.